

దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

సీఎం ప్రజావాణికి 246 దరఖాస్తులు

బేగంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మహాత్మాజ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణికి 246 దరఖాస్తులు వచ్చాయి. సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి డా.చిన్నారెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి 80, రెవెన్యూ 42, విద్యుత్ 18, రేషన్‌కార్డుల కోసం 8, ఇందిరమ్మ ఇళ్లు 30, ఇతర శాఖలకు సంబంధించి 68 దరఖాస్తులు వచ్చినట్లు ప్రజావాణి అధికారి దివ్య తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బూర్గుల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నరేందర్‌రెడ్డికి చెందిన 25 గుంటల భూమి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురైంది. కబ్జాదారుల నుంచి విడిపించాలని సీఎం ప్రజావాణిలోని ప్రవాసీ ప్రజావాణి కౌంటర్‌లో ప్రవాసీ విభాగం కన్వీనర్ బొజ్జ అమరేందర్‌రెడ్డికి ఎన్ఆర్ఐ నరేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు వినతిపత్రం ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవిశంకర్

కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

పంజాగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఒకేషనల్ కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రభుత్వ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్ ఒకేషనల్ జూనియర్ అధ్యాపకుల సంఘం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా విద్యార్థులకు బోధన చేస్తున్న తమను క్రమబద్ధీకరించాలని కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించిన గత ప్రభుత్వం.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం నాయకులు గౌతమ్, నగేష్, హసీన బేగం, అంజనేయులు, శివానంద్, రామస్వామి, ఎం.జ్యోతి, వంశీకృష్ణ, మల్లయ్య, శ్రీనివాస్, వి.జ్యోతి, నర్సమ్మ పాల్గొన్నారు.



జలమండలి జీఎంకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

తాగునీరు, సివరేజ్ సమస్యలను పరిష్కరించాలి

వెంగళరావునగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న తాగునీరు, సివరేజ్ సమస్యలను పరిష్కరించాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులతో కలిసి డివిజన్‌లోని జవహర్‌నగర్, కమాన్ గల్లీ లో శుక్రవారం ఆయన పర్యటించారు. అనంతరం జలమండలి డివిజన్-6 జీఎం ప్రభాకర్‌రావుకు సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కన్వీనర్ కె.గంగరాజు, డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, సుప్రియగౌడ్, విజయ్ కుమార్, జబ్బార్, శివ, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వరరావు, నర్మద, సునీత, నాగలక్ష్మి, గణేశ్ పాల్గొన్నారు.



బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మి

పార్కులో బోరు పనులు ప్రారంభం

బేగంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ బస్టాండ్ సమీపంలోని పార్కులో బోరువెల్ పనులను కార్పొరేటర్ కొలను లక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కుల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు ఖలీల్‌బేగ్, రాజు, పురుషోత్తం, రాము, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆ సంఘం అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడుచుకోవాలన్నారు. డా. రామ్‌సింగ్, సూరి హరిబాబు, ముత్యాల నాగేందర్, నాగేశ్వర్ గుప్తా, సుబ్బారావు, మనోజ్, కృష్ణారెడ్డి, పెసల పవన్ పాల్గొన్నారు.

ట్రా‘ఫికర్’

- ఉదయం నుంచి రాత్రి వరకు వాహనాల రద్దీ
- ఇబ్బందులు పడిన వాహనదారులు



లక్డీకాపూల్‌లో వాహనాల రద్దీ

ఖైరతాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ఉదయం నుంచి రాత్రి వరకు నగరం నడిబొడ్డున తీవ్ర ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు అవస్థలు పడ్డారు. ముఖ్యమంత్రి, ఇతర వీఐపీల కార్యక్రమాలు, ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ బహిరంగసభ కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు. ఉదయమే లక్డీకాపూల్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహావిష్కరణకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, వీఐపీలు వచ్చారు. దీంతో ట్రాఫిక్‌ను పోలీసులు దారి మళ్లించారు. అనంతరం రవీంద్రభారతిలో రోశయ్య జయంతి కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు మంత్రులు హాజరయ్యారు. అదే సమయంలో విద్యార్థి సంఘాలు సచివాలయ ముట్టడికి పిలుపునివ్వడంతో అక్కడ ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఇక మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎల్బీస్టేడియంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు, ఇతర జిల్లాల నుంచి కార్యకర్తలు, ప్రముఖులు రావడంతో చాలాచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో లక్డీకాపూల్, ఖైరతాబాద్, సైఫాబాద్, లిబర్టీ, హిమాయత్‌నగర్, ఆబిడ్స్, నాంపల్లి, మాసాబ్‌ట్యాంక్, చింతల బస్తీ, పంజాగుట్ట, సోమాజిగూడ, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ వలయంలో చిక్కుకున్న వాహనదారులు గంటల తరబడి ముందుకు కదలలేక తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

పదవులకే వన్నె తెచ్చిన రోశయ్య : తలసాని

అమీర్‌పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పదవులకే వన్నె తీసుకువచ్చిన గొప్ప నాయకుడు కొణిజేటి రోశయ్య అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేటలోని నేచర్ క్యూర్ ఆస్పత్రిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 92వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ శాసనమండలి సభ్యుడిగానూ, ఎమ్మెల్యేగానూ, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగానూ, తమిళనాడు గవర్నర్‌గానూ రోశయ్య ప్రజలకు విశేష సేవలందించారని గుర్తు చేశారు. అత్యధిక సార్లు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎవరైనా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తారని, రోశయ్య ను వెతుక్కుంటూ పదవులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సరళ, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, ఆస్పత్రి డైరెక్టర్ శ్రీకాంత్‌బాబు, ప్రిన్సిపాల్ మల్లికార్జున్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, గుడిగె శ్రీనివాస్ యాదవ్, ఆకుల రాజు, శివ, ఉత్తమ్ కుమార్, వనం శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రకృతి చికిత్సాలయంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే తలసాని

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- సచివాలయ ముట్టడికి డీవైఎఫ్ఐ యత్నం

ఖైరతాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ శుక్రవారం సచివాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టింది. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సచివాలయ ముట్టడికి యత్నించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అరెస్ట్ చేసిన వారిని నగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జావీద్, టీపీ టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐత విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ నేతలను అరెస్ట్ చేస్తున్న పోలీసులు



ప్రధాని మోదీ అమ్మ పేరిట మొక్క పిలుపు మేరకు ఫిలింనగర్‌లో మొక్కలు నాటుతున్న బీజేవైఎం కన్వీనర్ దండుగుల శేఖర్, నాయకులు నర్సింహ, మహేష్, ప్రసాద్ తదితరులు

● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ఇతర అధికారులు నివాళులర్పించారు.

బోగస్ కన్సల్టెన్సీపై ఫిర్యాదు

అమీర్‌పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నకిలీ నియామకపత్రాలను అందజేసి నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టి లక్షలు దండుకున్న ఓ బోగస్ కన్సల్టెన్సీపై బాధితులు శుక్రవారం ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెలన్నర కిందట ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయలేదని ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లోని ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ కేసును సెటిల్ చేసుకొమ్మని చెప్పి తిప్పి పంపాడంటూ రాకేష్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన రాకేష్ ఉద్యోగాన్వేషణలో మహారాష్ట్ర నుంచి నగరానికి వచ్చి ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో రాకేష్‌కు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి పరిచయమై తనకు కన్సల్టెన్సీ ఉందని కొంతనగదు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. నిజమని నమ్మిన బాధితుడు నైజ3.35 లక్షలను ఇచ్చాడు. దీంతో దుర్గాప్రసాద్ కేరళకు చెందిన ఓ ప్రముఖ కంపెనీ పేరుమీద నకిలీ లోగోలతో నియామకపత్రం సృష్టించి ఇచ్చాడు. కంపెనీ పేరుమీద కూడా నకిలీ ఈమెయిల్ ఐడీలను తయారు చేశాడు. నెల రోజుల తర్వాత బాధితుడు చెల్లించిన సైకం నుంచి కొంతవేతనంగా వచ్చిదంటూ ఏటీఎం నుంచి తీసి ఇచ్చాడు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు ఆరా తీయగా తన వద్ద ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న ఎస్ఆర్‌నగర్‌లోని జేపీ మాస్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కన్సెల్టెన్సీ వారు నకిలీ నియామకపత్రాలను ఇచ్చి మోసం చేశారని గుర్తించాడు. వెళ్లి తన వద్ద తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించాలని నిలదీశాడు. దీంతో రాజీనామా చేయండి తీసుకున్న మొత్తం నగదు తిరిగి ఇస్తామని నమ్మబలికారు. 2024 ఆగస్టు 25వ తేదీ నాటికి తీసుకున్న నగదు తిరిగి ఇస్తామని చెప్పారు. సంవత్సరం గడిచిపోయినప్పటికీ తీసుకున్న నగదు ఇవ్వకపోగా నెలన్నర కిందట బాధితుడు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. ఈ సమయంలో బాధితుడితో మాట్లాడిన ఓ ఎస్ఐ సెటిల్ చేసుకోండని తొలుత రూ.10వేలు ఇప్పిస్తానని మిగిలినవి తరువాత ఇప్పిస్తామని మాట్లాడుకోండని చెప్పాడని బాధితుడు రాకేష్ తెలిపాడు. అయినప్పటికి ఇప్పటి వరకు కన్సెల్టెన్సీ నిర్వాహకులు డబ్బులు ఇవ్వలేదన్నారు. తన వంటి బాధితులు మరో 15 మంది వరకు ఉంటారని చెప్పాడు. కన్సెల్టెన్సీ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, ఉష తమను మోసం చేశారని రాకేష్‌తో పాటు నెల్లూరుకు చెందిన సుమంత్ అముదాల అనే యువకుడు తాను రూ.2.70 లక్షలను కన్సెల్టెన్సీకి ఇచ్చి మోసపోయామని తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

యువకుల ఫిర్యాదును పరిశీలించి కేసు నమోదు చేస్తామని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు బాధితులు ఎస్ఐపై చేసిన ఆరోపణలు కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు.



విద్యార్థినికి నగదు బహుమతిని అందజేస్తున్న డీఎల్ఎన్ రాజు, మధురానగర్ సంక్షేమ సమితి ప్రతినిధులు

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

పంజాగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీహాల్లో అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ స్మారక విద్యానిధి కింద నగదు బహుమతిని అందజేశారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన వ్యక్తి అల్లూరి అని మధురానగర్ ఇండోర్ స్టేడియం దాత డి.ఎల్.ఎన్ రాజు అన్నారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు మనోహర్‌రావు, కోశాధికారి సుష్మ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు యాదవ్, మాజీ అధ్యక్షుడు ఆర్.సాంబశివరావు, కె.విశ్వప్రకాశ్, జేఎస్ఆర్ దాస్, సమితి ప్రతినిధులు సత్యనారాయణరాజు, ఎం.శేషాచారి, సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వరుణ్ మోటార్స్ షోరూం సీజ్..!

బంజారాహిల్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లుగా ప్రకటనల రుసుము చెల్లించనందుకు, ట్రేడ్ లైసెన్స్‌లో తక్కువ నిర్మాణ విస్తీర్ణం చూపినందుకు బంజారాహిల్స్‌లోని వరుణ్ మోటార్స్ షోరూంను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం తనిఖీ చేసిన అధికారులు ఆయా కారణాల దృష్ట్యా షోరూంకు తాళం వేశారు. అనుమతి లేకుండా సెల్లార్ వినియోగిస్తున్నందుకు పంజాగుట్టలోని ఐసీఎఫ్ఏఐ భవనం సెల్లార్‌ను సీజ్ చేశారు.

సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయం పేరిట మోసం

అమీర్‌పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయం పేరిట ఓ కారు షోరూమ్ నిర్వాహకుడు మోసం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు, బాధితులు తెలిపిన ప్రకారం.. గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన నంద హైటెక్ సిటీలో ఉంటున్నాడు. ఉపాధి లేక కారుకొని నడపాలని అనుకున్నాడు. బల్కంపేటలోని శ్రీ బాలజీ సెకండ్ హ్యాండ్ కార్ల సేల్స్ షాపునకు వచ్చి రూ.7 లక్షలు చెల్లించి స్విఫ్ట్ డిజైర్ కారు కొన్నాడు. నెల రోజుల తర్వాత వాహనం పై ఫైనాన్స్ ఉందని, ఈఎంఐ కట్టలేదని మార్చిలో ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు కారు తీసుకెళ్లారు. దీంతో కారు విక్రయించిన శ్రీ బాలజీ కార్స్ యజమాని శంకర్ వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని తెలిపాడు. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రైవేట్ ఫైనాన్స్ తీసుకుని కారు కొన్నానని వడ్డీ కూడా కట్టలేక పోతున్నట్లు చెప్పాడు. శంకర్ చేతిలో చాలామంది మోసపోయారని, తనకు న్యాయం చేయాలని కోరాడు. అలాగే, సాగర్ అనే యువకుడు కూడ శంకర్‌కు రూ.1.8 లక్షలు చెల్లించి స్విఫ్ట్ కారు తీసుకుని మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై బాధితులు శుక్రవారం ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ ముందు మీడియాతో మాట్లాడారు. ఈ విషయమై ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి స్పందిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

తెరిచి ఉంచిన కారు డోరు ఢీకొని తీవ్ర గాయాలు

బంజారాహిల్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెరిచి ఉంచిన కారు డోరు ఢీకొని ఓ యువతి తీవ్రంగా గాయపడింది. బంజారాహిల్స్ అరోరాకాలనీకి చెందిన అఖిల నిరుద్యోగి. గత నెల 25న ఆమె ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పక్క నుంచి ఓ వ్యక్తి కారు డోరు తెరిచాడు. దీంతో డోరు ఢీకొని తీవ్రంగా గాయపడింది. కేర్ ఆస్పత్రిలో కనీసం మాట్లాడలేని పరిస్థితికి చేరుకుంది. ఇటీవల కోలుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డి మార్ట్‌లో యాలకుల ప్యాకెట్లు చోరీ

బేగంపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డి మార్ట్‌లో యాలకుల ప్యాకెట్లు చోరీ చేస్తున్న దొంగను పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్ డి మార్ట్‌లో ఇటీవల తరచూ యాలకుల ప్యాకెట్లు మాయమవుతున్నాయి. ఈ విషయాన్ని సిబ్బంది ఆలస్యంగా గుర్తించారు. సీసీ ఫుటేజీలు తనిఖీ చేయగా ఓ వ్యక్తి ఇలాచి ప్యాకెట్లు తీసుకొని వాష్‌రూంలోకి వెళ్లి లోదుస్తుల్లో దాచుకొని వెళ్తున్నట్లు వెల్లడైంది. 200 గ్రాముల ఇలాచి ప్యాకెట్లు తీసుకొని దుస్తుల్లో దాచుకుని తిరిగి వెళుతుండగా సిబ్బంది పట్టుకుని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు. తన పేరు దీపక్‌కుమార్ అని, కేటరింగ్ పనులు చేస్తుంటానని, ఇప్పటి వరకు పలుమార్లు వచ్చి ఇలాచి ప్యాకెట్లను తీసుకెళ్లినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతీ ఒక్కరూ హక్కుల గురించి తెలుసుకోవాలి

పంజాగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, న్యాయం కోసం పోరాడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్, క్రైమ్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌హెచ్ఆర్‌సీసీబీ) సంస్థ రాష్ట్ర ప్యాట్రన్ డాక్టర్ స్వామి సందీప్ అన్నారు. సంస్థ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన శుక్రవారం సోమాజిగూడ మహేశ్వరి ఛాంబర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు మానవ హక్కుల గురించి వివరించాలని సూచించారు. సమావేశంలో సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి షెరాజ్ హుస్సేన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జిగోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ రవీంద్ర సొసైటీ మెహర్‌బాబా, జూబ్లీ ఎన్‌క్లేవ్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ మాదాపూర్ శ్రీచైతన్య కాలేజ్, పవర్ మెక్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ బేగంపేట పోస్టాఫీస్, పెద్దమ్మనగర్ ఫీడర్ల పరిధిలోని పలుప్రాంతాల్లోనూ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11కేవీ స్వరాజ్‌నగర్, ఆదిత్య ఎన్‌క్లేవ్, గ్రీన్‌పార్కు హోటల్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లోనూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ నేతలు



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి నేతృత్వంలో సభకు వెళ్తున్న కార్యకర్తలు

పంజాగుట్ట/అమీర్‌పేట/బోరబండ/ఖైరతాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): ‘జై బాపూ-జై భీమ్-జై సంవిధాన్’లో భాగంగా ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయ సమర భేరి పేరిట టీపీసీసీ శుక్రవారం తలపెట్టిన సభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అలాగే, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి.భవానీ శంకర్ ఆధ్వర్యంలో ర్యాలీని వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తామని చెప్పారు. వెంగళరావునగర్ నుంచి ఏవీ మల్లేష్‌గౌడ్, సన్నీగౌడ్, శివ, బన్నీ, శ్రావణ్‌రాజు, శ్వేత, నాగరాజు మోజెస్ వెళ్లారు. ఖైరతాబాద్ నుంచి కార్పొరేటర్ విజయారెడ్డి, బోరబండ నుంచి హబీబాసుల్తానా ఆధ్వర్యంలో పలువురు సభకు వెళ్లారు.



ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో బస్సులను ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

లష్కర్ బోనాలకు రోడ్డంతా గుంతలే..!

● ఇబ్బందులు పడుతున్న భక్తులు ● అధికారుల తీరుపై ఆగ్రహం


చిత్ర దర్గా వద్ద ధ్వంసమైన డ్రైనేజీ, రోడ్డు

సికింద్రాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతరలో తొలి అంకమైన ఘటోత్సవం ప్రారంభమైంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఘటంతో పాటు సికింద్రాబాద్‌లోని ఇతర ఆలయాల అమ్మవారి ఘటాలను ప్రతి రోజూ ఆయా ఆలయాల పరిధిలో ఊరేగిస్తున్నారు. భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో నగరం నిండా ఉత్సాహ వాతావరణం నెలకొంది. అయితే ఈ ఉత్సవ సంబరాలకు రోడ్ల పరిస్థితి తీవ్ర అంతరాయం కలిగిస్తోంది.

లష్కర్ బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. ఆలయ పరిసర ప్రాంతాల్లోని అంతర్గత రహదారులు మాత్రం అసలు మరమ్మతుల మాటే మరచిపోయాయి. ఈ నెల 13, 14తేదీల్లో బోనాల జాతర జరగనున్నప్పటికీ, ఇంకా రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. " ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతరకు లక్షలాది మంది ప్రజలు పాల్గొంటారు. అలాంటప్పుడు ఈ మార్గాలపై కనీసం వారం ముందు నుంచైనా రోడ్ల మరమ్మతులు చేయకపోవడాన్ని ఏమనాలి?" అని పలువురు భక్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గుంతలమయమైన ఈ రోడ్లలో చిరుజల్లులకే వర్షపు నీరు నిలిచిపోయి, మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదని వారు పేర్కొంటున్నారు. ముున్ముందు భారీ వర్షాలు పడితే సమస్య మరింత జటిలమవుతుందని, ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, ప్రాధాన్యత కలిగిన ఊరేగింపు మార్గాల్లో తక్షణం రిపేర్లు చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.


ప్యారడైజ్ హోటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై నిలిచిన నీరు


జనరల్ బజార్‌లో దెబ్బతిన్న రోడ్డు


కండోజి బజార్‌లో రోడ్ల దుస్థితి


ఈస్ట్ మారేడుపల్లిలో ధ్వంసమైన రహదారి

రక్షణ కిట్ల పంపిణీ



జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి తార్నాకలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, సికింద్రాబాద్ సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్, నీల తదితరులు పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి


రైల్వే జీఎంను సన్మానిస్తున్న మజ్దూర్ యూనియన్ నేతలు

రైల్వే జీఎంను కలిసిన మజ్దూర్ యూనియన్ నేతలు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందీప్‌కుమార్‌మాథూర్‌ను దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నేతలు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎంను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, జోనల్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, కోశాధికారి సరోజినిరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ఉదయభాస్కర్, రామకృష్ణ, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి రవీందర్, అధ్యక్షుడు ఖాజాబాబా, కోశాధికారి నర్సింహారెడ్డి, యూనియన్ నేతలు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

చిలకలగూడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బోనాలు సమర్పించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యాల కల్పనపై ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం కార్పొరేటర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆషాఢ మాసం సందర్భంగా ఆలయాలకు బోనాలు సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫలహారం బండి ఊరేగింపు రోజున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముత్యాలమ్మ ఆలయం, ఫలహారం బండి నిర్వాహకులు, పోలీసులు, విద్యుత్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.


సిద్ధార్థను శాలువాతో సత్కరిస్తున్న యుగంధర్

'కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయండి'

చిలకలగూడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వేలో కారుణ్య నియామకాల ప్రక్రియలో వేగం పెంచాలని ఆలిండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ ప్రతినిధులు చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ కటిని కోరారు. ఈ మేరకు శుక్రవారం రైల్ నిలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అర్హులైన వారికి కారుణ్య నియామకం, పెన్షన్ మంజూరికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు. స్పందించిన ఆయన త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అనంతరం సిద్ధార్థను శాలువతో సత్కరించి, తిరుమల శ్రీవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి యుగంధర్, రేణిగుంట బ్రాంచి కార్యదర్శి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బాగుండాలని పూజలు


విజయదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బౌద్ధనగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పజ్జన్న సేన, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు నవీన్‌కుమార్‌చారి, రవికుమార్, బాలాజీ, సద్దాం అస్గర్‌అలీ, జియా తదితరులు సీతాఫల్‌మండి ఉప్పలమ్మ సమేత విజయదుర్గా ఆలయం, మసీదుల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. కేసీఆర్ హయంలో ప్రజలు సుభిక్షంగా, ప్రశాంతంగా ఉండేవారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడి ప్రజలకు మరల మంచిపాలన అందించాలని పూజలు, ప్రార్థనలు చేశామని చంద్రశేఖర్ చెప్పారు.


సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా సుదర్శన హోమం

రెజిమెంటల్‌బజార్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లోని పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రిస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం సుదర్శన హోమం నిర్వహించారు. సాయంత్రం విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, యాగశాల ఆరాధన, మూర్తి కుంభ ఆరాధన పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల హాజరయ్యే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ సత్యనారాయణ, కమిటీ సభ్యులు నందికంటి రవి, శ్రీనివాస్, వీరేష్, పరమేశ్వరి అన్ని ఏర్పాట్లు చేశారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


పికెట్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి ఖర్గే సభకు ర్యాలీగా కార్యకర్తలతో కలిసి వెళ్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్


ఖర్గే సభకు పార్టీ నాయకులతో కలిసి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

కాంగ్రెస్ మహాసభకు తరలిన పార్టీ శ్రేణులు

మారేడుపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నుంచి నాయకులు కార్యకర్తలు శుక్రవారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బస్సులు, ద్విచక్రవాహనాలు, కార్లలో సభకు తరలివెళ్లగా ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతోందని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం ఖర్గే చేసిన పోరాటం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యేతో పాటు కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మధుకర్, సతీష్‌గుప్తా, రవీందర్, నర్సింహాయాదవ్, సరిత, మురళిముదిరాజ్, ఆంజనేయులు తదితరులున్నారు.

సికింద్రాబాద్: ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సభకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాగీరు ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు.

తిరుమలగిరి: ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సభకు బొల్లారం నుంచి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరసింహన్ కన్నన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట జీవీ బాలరాజు, నాగేందర్ తదితరులు ఉన్నారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

● కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్


అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జంపన ప్రతాప్

బోయినపల్లి, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అందరికి ఆదర్శప్రాయుడని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ కొనియాడారు. బోయినపల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద వివేకనంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జంపన ప్రతాప్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు లాంటి మహనీయుడు తెలుగు రాష్ట్రంలో జన్మించడం గర్వకారణమని అన్నారు. అణగారిన వర్గాలు, గిరిజనుల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. సాయుధ పోరాటం ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యాన్నే గడగడలాడించి దేశం కోసం ప్రాణాలర్పించిన ధీరుడు అల్లూరి అని ప్రతాప్ గుర్తు చేశారు. అల్లూరి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని, దేశ భక్తిని పెంపొందించుకోవాలని ప్రతాప్ కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి, సెక్రటరీ శశిరాజ్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, దాదారావు, గడ్డం సామ్యూల్, కృష్ణ, ముత్యాలు, వరప్రసాద్, శ్రీను, యాదగిరి, సాయిబాబాయాదవ్, నర్సింగ్ రాజు, సురేష్ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

● సచివాలయ ముట్టడికి డీవైఎఫ్ఐ యత్నం


డీవైఎఫ్ఐ నేతలను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

ఖైరతాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ శుక్రవారం సచివాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టింది. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సచివాలయ ముట్టడికి యత్నించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అరెస్ట్ చేసిన వారిని నగరంలోని పలు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జావీద్, టీపీ టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐత విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బోగస్ కన్సల్టెన్సీపై ఫిర్యాదు

అమీర్‌పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నకిలీ నియామకపత్రాలను అందజేసి నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టి లక్షలు దండుకున్న ఓ బోగస్ కన్సల్టెన్సీపై బాధితులు శుక్రవారం ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెలన్నర కిందట ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయలేదని ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లోని ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ కేసును సెటిల్ చేసుకొమ్మని చెప్పి తిప్పి పంపాడంటూ రాకేష్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన రాకేష్ ఉద్యోగాన్వేషణలో మహారాష్ట్ర నుంచి నగరానికి వచ్చి ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో రాకేష్‌కు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి పరిచయమై తనకు కన్సల్టెన్సీ ఉందని కొంతనగదు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. నిజమని నమ్మిన బాధితుడు నైజ3.35 లక్షలను ఇచ్చాడు. దీంతో దుర్గాప్రసాద్ కేరళకు చెందిన ఓ ప్రముఖ కంపెనీ పేరుమీద నకిలీ లోగోలతో నియామకపత్రం సృష్టించి ఇచ్చాడు. కంపెనీ పేరుమీద కూడా నకిలీ ఈమెయిల్ ఐడీలను తయారు చేశాడు. నెల రోజుల తర్వాత బాధితుడు చెల్లించిన పైకం నుంచి కొంతవేతనంగా వచ్చిందంటూ ఏటీఎం నుంచి తీసి ఇచ్చాడు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు ఆరా తీయగా తన వద్ద ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న ఎస్ఆర్‌నగర్‌లోని జేపీ మాస్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కన్సల్టెన్సీ వారు నకిలీ నియామకపు పత్రాలను ఇచ్చి మోసం చేశారని గుర్తించాడు. వెళ్లి తన వద్ద తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించాలని నిలదీశాడు. దీంతో రాజీనామ చేయండి తీసుకున్న మొత్తం నగదు తిరిగి ఇస్తామని నమ్మబలికారు. 2024 ఆగస్టు 25వ తేదీ నాటికి తీసుకున్న నగదు తిరిగి ఇస్తామని చెప్పారు. సంవత్సరం గడిచిపోయినప్పటికీ తీసుకున్న నగదు ఇవ్వకపోగా నెలన్నర కిందట బాధితుడు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. ఈ సమయంలో బాధితుడితో మాట్లాడిన ఓ ఎస్ఐ సెటిల్ చేసుకోండని తొలుత రూ.10వేలు ఇప్పిస్తానని మిగిలినవి తరువాత ఇప్పిస్తామని మాట్లాడుకోండని చెప్పాడని బాధితుడు రాకేష్ తెలిపాడు.

అయినప్పటికి ఇప్పటి వరకు కన్సల్టెన్సీ నిర్వాహకులు డబ్బులు ఇవ్వలేదన్నారు. తన వంటి బాధితులు మరో 15 మంది వరకు ఉంటారని చెప్పాడు. కన్సల్టెన్సీ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, ఉష తమను మోసం చేశారని రాకేష్‌తో పాటు నెల్లూరుకు చెందిన సుమంత్ అముదాల అనే యువకుడు తాను రూ.2.70 లక్షలను కన్సల్టెన్సీకి ఇచ్చి మోసపోయామని తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యువకుల ఫిర్యాదును పరిశీలించి కేసు నమోదు చేస్తామని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు బాధితులు ఎస్ఐపై చేసిన ఆరోపణలు కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు.

7న ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవం

బౌద్ధనగర్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ వార్షికోత్సవాన్ని ఈ నెల 7న నిర్వహిస్తున్నామని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పీ) హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి డప్పు మల్లికార్జున్ మాదిగ తెలిపారు. బౌద్ధనగర్ డివిజన్ న్యూఅశోక్‌నగర్‌లో స్థానిక ఎంఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు దేవేందర్‌మాదిగ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎమ్మార్పీఎస్ నూతనజెండా గద్దె నిర్మాణ పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవంతో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఈ నెల 7న పార్శీగుట్ట కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మల్లికార్జున్‌మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రమాదిగ, శివప్రసాద్, డప్పు మహేశ్, హరి, రజక, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు అరవింద్, మధు, వీరభద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ


రామచందర్‌రావును సన్మానించి పూలబొకేను అందజేస్తున్న ఓబీసీ రాష్ట్ర నాయకుడు రఘుపతిగౌడ్

తార్నాక, చిలకలగూడ, జూలై 4 (ఆంధ్రజ్యోతి): బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్ రావుకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శుక్రవారం ఆయన నివాసంలో పలువురు నాయకులు రామచందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్‌రావు, కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు బిరాదర్ హన్మంత్, శ్రీధర్‌రెడ్డి, గోపి, మోగేశ్వర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, క్రాంతికుమార్, శ్రీధర్‌రెడ్డి, మంజులవాణి, అరుణ, ఓబీసీ రాష్ట్ర నాయకుడు రఘుపతిగౌడ్, బీజేపీ నాయకులు వెంకన్నగౌడ్, మధుమోహన్‌రెడ్డి, వెంకటయ్య, సురేష్, భాస్కర్, రమేష్‌నాయక్, సోమయ్యగౌడ్, ఏవీచారి, పెంటాజీ, కృష్ణ బీజేపీ సీనియర్ నాయకుడు బండపల్లి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్చురీలో గుర్తు తెలియని మృతదేహం

రెజిమెంటల్‌బజార్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని భద్రపరిచినట్టు మార్కెట్ పోలీసులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రోడ్డుపై అచేతనంగా పడి ఉన్న వ్యక్తిని చూసి అంబులెన్స్‌కు సమాచారం అందించామన్నారు. పరీక్షించిన సిబ్బంది మృతి చెందినట్టు తెలిపారు. అతని సమాచారం తెలియకపోవడంతో గాంధీ ఆస్పత్రి మార్చురీకి పంపించామని చెప్పారు. మృతుడి వయస్సు 35-40 సంవత్సరాలు ఉంటుందని, అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని వారు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం


అదృశ్యమైన సత్యనారాయణ

అడ్డగుట్ట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్టలోని తుకారంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తుకారాంగేట్‌కు చెందిన సత్యనారాయణ (50) ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 1న ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఆయన ఆ రోజు రాత్రి వరకు ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోయింది. వెంటనే సత్యనారాయణ భార్య కవిత తుకారాంగేట్ పోలీసులకు ఈ నెల 3న భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అడ్డగుట్ట సీ సెక్షన్‌లో..

పనికని ఇంటినుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగుట్ట సీ సెక్షన్‌కు చెందిన ఎల్లమ్మ (40) గురువారం పని కోసమని ఇంటి నుంచి వెళ్లి రాత్రి వరకు రాలేదు. కుటుంబసభ్యులు ఎల్లమ్మ గురించి బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసిన ఫలితం లేకపోవడంతో సోదరి అనిత వెంటనే తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కింద కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయం పేరిట మోసం

అమీర్‌పేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సెకండ్ హ్యాండ్ కార్ల విక్రయం పేరిట ఓ కారు షోరూమ్ నిర్వాహకుడు మోసం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు, బాధితులు తెలిపిన ప్రకారం.. గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన నంద హైటెక్ సిటీలో ఉంటున్నాడు. ఉపాధి లేక కారుకొని నడపాలని అనుకున్నాడు. బల్కంపేటలోని శ్రీ బాలజీ సెకండ్ హ్యాండ్ కార్ల సేల్స్ షాపునకు వచ్చి రూ.7 లక్షలు చెల్లించి స్విఫ్ట్ డిజైర్ కారు కొన్నాడు. నెల రోజుల తర్వాత వాహనం పై ఫైనాన్స్ ఉందని, ఈఎంఐ కట్టలేదని మార్చిలో ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులు కారు తీసుకెళ్లారు. దీంతో కారు విక్రయించిన శ్రీ బాలజీ కార్స్ యజమాని శంకర్ వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని తెలిపాడు. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రైవేట్ ఫైనాన్స్ తీసుకుని కారు కొన్నానని వడ్డీ కూడా కట్టలేక పోతున్నట్లు చెప్పాడు. శంకర్ చేతిలో చాలామంది మోసపోయారని, తనకు న్యాయం చేయాలని కోరాడు. అలాగే, సాగర్ అనే యువకుడు కూడ శంకర్‌కు రూ.1.8 లక్షలు చెల్లించి స్విఫ్ట్ కారు తీసుకుని మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై బాధితులు శక్రవారం ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ ముందు మీడియాతో మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి స్పందిస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

వరుణ్ మోటార్స్ షోరూం సీజ్..!

బంజారాహిల్స్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లుగా ప్రకటనల రుసుము చెల్లించనందుకు, ట్రేడ్ లైసెన్స్‌లో తక్కువ నిర్మాణ విస్తీర్ణం చూపినందుకు బంజారాహిల్స్‌లోని వరుణ్ మోటార్స్ షోరూంను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం తనిఖీ చేసిన అధికారులు ఆయా కారణాల దృష్ట్యా షోరూంకు తాళం వేశారు. అనుమతి లేకుండా సెల్లార్ వినియోగిస్తున్నందుకు పంజాగుట్టలోని ఐసీఎఫ్ఏఐ భవనం సెల్లార్‌ను సీజ్ చేశారు.